వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 306 శుక్రవారం | 21 జూన్ 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




## స్వదేశాగమన శుభాకాంక్షలు

సీనియర్ జర్నలిస్ట్, వరంగల్ వాయిస్ ఎడిటర్ **గడ్డం కేశవమూర్తి,** మరో జర్నలిస్ట్ **బొజ్జం చొక్కారావు, మాడిశెట్టి జీవన్ కుమార్, కొమాకుల మధుకర్, తోపుచెర్ల వేణుగోపాలరావు** లతో కలిసి థాయిలాండ్ దేశం పర్యటనలో భాగంగా గత ఐదు రోజులపాటు థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్, పట్టయా తదితర నగరాలను సందర్శించి రేపు (శనివారం) వరంగల్ జిల్లాకు విచ్చేస్తున్న శుభ సందర్భంగా వారికివే మా శుభాబివందనాలు..

ఇట్లు : **సామల సూర్య ప్రకాశ్**
వరంగల్ వాయిస్ నెట్ వర్క్ ఇంచార్జి,
**వెన్ను రాము, గోలి రవి**
డెస్క్ ఇంచార్జులు,
**సిద్దోజు రాకేశ్, పూజరి విజయ్**
జర్నలిస్టులు



## మూడు నెలలు.. 20కి పైగా దొంగతనాలు

- వరుస చోరీలతో బెంబేలెత్తుతున్న ప్రజలు
- పనిచేయని సీసీ కెమెరాలు
- నిద్రావస్థలో క్రైం పోలీసులు



8లో

## తనువు, మనసును ఏకం చేసే సాధనమే యోగా

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి



2లో

## మ్యాచింగ్ గ్రాంట్ ఇప్పిస్తా..

జిల్లా కో-ఆపరేటివ్ రిజిస్ట్రర్ సంజీవరెడ్డి

ఘనంగా పాదుపు సంఘం మొదటి వార్షికోత్సవం



8లో

## 24 నుంచి జూడాల సమ్మె


ఎంజీఎంలోని గాంధీ విగ్రహానికి వినతి

# పరకాల పెద్ద చెరువులో.. మట్టి దొంగలు



- ఏసీపీ కార్యాలయం వెనుకాలే డంపింగ్
- అక్రమార్కుల కొమ్ము కాస్తున్న అధికారులు
- అక్కడినుంచి ట్రాక్టర్ల ద్వారా తరలింపు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జనం

పరకాల పెద్ద చెరువులో దొంగలు పడ్డారు. వేసవి కాలం నేపథ్యంలో అడుగంటిన పెద్ద చెరువును తమ కల్పతరువుగా మార్చుకున్నారు. పెద్ద మొత్తంలో మట్టి తరలిస్తూ కోట్లు గడిస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా జేసీబీ సహాయంతో పెద్ద మొత్తంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. గత రెండు రోజుల్లోనే ఏసీపీ కార్యాలయం వెనకాలే వందల ట్రిప్పుల మట్టి డంపింగ్ అయిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోంది. అయితే ఇదంతా రెవెన్యూ, పోలీసు అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమాలను అరికట్టాల్సిన అధికారులే అక్రమార్కుల కొమ్ము కాస్తున్నారంటూ బహిరంగంగానే విమర్శిస్తున్నారు. వారి అండదండలతోనే అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మట్టి దొంగలపై ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన మరుక్షణం వారు అక్రమార్కులకు సమాచారం ఇస్తూ వారిని అప్రమత్తం చేస్తున్నారని, దీంతో అక్రమ దందా మూడు టిప్పర్లు..ఆరు ట్రాక్టర్ల మాదిరిగా సాగుతోందంటున్నారు. - వరంగల్ వాయిస్, పరకాల



వివరాలు 2లో..

# పరకాల పెద్ద చెరువులో..
# మట్టి దొంగలు



**ఏసీపీ కార్యాలయం వెనుకాలే డంపింగ్**
**అక్కడినుంచి ట్రాక్టర్ల ద్వారా తరలింపు**
**అక్రమార్కుల కొమ్ము కాస్తున్న అధికారులు**
**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జనం**

**వరంగల్ వాయిస్, పరకాల :** వేసవి కాలం నేపథ్యంలో పరకాల పరిసర ప్రాంతాల్లోని పలు చెరువుల్లో నీరు లేక అడుగంటాయి. వర్షాకాలం ప్రారంభమైనా ఆశించిన రాతిలో వర్షం కురవక పోవడంతో అవన్నీ పచ్చిక బయళ్లను తలపిస్తున్నాయి. ఇదే అక్రమార్కులకు ఆదాయ వనరులుగా మారింది. పరకాల పెద్ద చెరువును వారి అక్రమాలకు అడ్డాగా మార్చుకున్నారు. వడ్డిచ్చేవాడే మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చుంటే ఏంటి అన్న చందంగా తమ అక్రమ సామ్రాజ్యాన్ని మూడు టిప్పర్లు..ఆరు ట్రాక్టర్లుగా విస్తరించారు. పగలు, రాత్రి తేడా లేకుండా దోచుకున్నోడికి దోచుకున్నంత అన్న చందంగా అక్రమ మట్టి వ్యాపారాన్ని చుట్టు పక్కలకూ విస్తరించారు. దీంతో అక్రమార్కులు కోట్లకు పడగెత్తుతూ ప్రభుత్వ అధికారులనే శాసిస్తున్నారు.

## వ్యాపారంగా విస్తరించి..

పరకాల పట్టణంలో ఒక మధ్య తరగతి వ్యక్తి తాను ఇల్లు కట్టుకుందామంటే మట్టి దొరకడం లేదు. అధికారుల చుట్టూ తిరిగితే నిబంధనల పేరు చెప్పి అదరగొట్టి పంపిస్తున్నారు. అదే మట్టి వ్యాపారం చేసేవారికి, రియల్టర్లకు మాత్రం అడిగినన్న ట్రిప్పులు మట్టి ఆఘమేగాల మీద వచ్చ వారి ప్లాట్లలో పడుతోంది. పెద్ద పెద్ద ప్లాట్లు నిర్మించేవారికి వందలు, వేల ట్రిప్పులు ఎలాంటి నిబంధనలు, రూల్స్ లేకుండానే దొరుకుతోంది. పరకాలలో సామాన్యుడు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నా దోపిడి, రిజిస్ట్రేషన్ అయిన స్థలంలో ఇల్లు కట్టుకుందామన్న ఇబ్బందే అన్నట్లుగా సామాన్యుడి పరిస్థితి మారింది. కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మాత్రం ఎలాంటి నిబంధనలు లేవు.

## ఏసీపీ కార్యాలయం వెనుకాలే..

గత రెండు రోజులుగా ఏసీపీ కార్యాలయం వెనకాలే వందల ట్రిప్పుల మట్టి, మొరం అక్రమంగా డంపింగ్ అయిందంటూ పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలుస్తోంది. చెరువు నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన మరుక్షణమే వారు వ్యాపారస్తులకు, అక్రమ రవాణా దారులకు సమాచారం ఇచ్చి, వారిని అప్రమత్తం చేస్తున్నారే తప్ప చర్యలు మాత్రం తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. మామూలుగా రోడ్డుపైన మట్టి ట్రాక్టర్ కనిపిస్తేనే, ట్రాక్టర్ ఆపి చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ, పోలీసులు నిద్ర మత్తును వీడడంలేదు. అయితే రెవెన్యూ, పోలీసుల కనుసన్నల్లోనే అక్రమ వ్యాపారం సాగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నారు. అక్రమ సంపాదనలో రెవెన్యూ, పోలీసు అధికారులు కూడా భాగస్వాములుగానే వ్యవహరిస్తున్నారని, అందుకు మట్టి దందాకు కళ్లెం పడడంలేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

### పెనం మీద నుంచి..
**- కౌన్సిలర్ రమ్యకృష్ణ మేఘనాథ**

పరకాల పట్టణంలో సామాన్యుని బతుకు పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టు అయింది. వాస్తవానికి రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచాక పరకాల ప్రజలంతా, తమ కష్టాలు తీర్చే నాయకుడు వచ్చాడని సంతోషపడ్డారని నాలుగో వార్డు కౌన్సిలర్ దేవునూరి రమ్యకృష్ణ మేఘనాథ అన్నారు. కానీ, నేడు అందుకు విరుద్ధంగా, మరింత జఠిలంగా సామాన్యుడి బతుకులు తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి అక్రమ దందాను అరికట్టే వారే లేకుండా పోయారని ఆరోపించారు.

# మూడు నెలలు..
# 20కి పైగా దొంగతనాలు



**వరుస చోరీలతో బెంబేలెత్తుతున్న ప్రజలు**
**పనిచేయని సీసీ కెమెరాలు**
**నిద్రావస్థలో క్రైం పోలీసులు**

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మానుకోట జిల్లాను దొంగల బెడద పట్టి పీడిస్తోంది. మూడు నెలల వ్యవధిలో 20కి పైగా దొంగతనాలు జరిగాయంటే జిల్లా క్రైం పోలీసులు ఎంత సమర్థవంతంగా పనిచేస్తున్నారో తెలుస్తోంది. దీంతో జిల్లా ప్రజలు ఊరికి వెళ్లాలన్నా.. సరదాగా విహార యాత్రలకు వెళ్లాలన్నా జంకుతున్నారు. ఎప్పుడు ఏ దొంగతనం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దొంగతనాలను అరికట్టాల్సిన సీసీఎస్ పోలీసులు నిద్రావస్థలో ఉన్నారని పలువురు విమర్శిస్తున్నారు. జిల్లా కేంద్రంలో తాళాలు వేసి ఉన్న గృహాలే టార్గెట్ గా జరుగుతున్న వరుస దొంగతనాలతో అందరిలో భయాందోళనలు నెలకొన్నాయి. అయితే ఇది పాత నేరస్థుల పనా.. లేక ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన దొంగల ముఠా సభ్యుల పనా అని నిర్ధారణ చేయాల్సి ఉంది. కాని అవేమి జరగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీసుల ఉదాసీనత సైతం దొంగలకు కలిసొస్తుందంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాగా ఉన్న సమయంలో సీసీఎస్(సెంట్రల్ క్రైం విభాగం) ఎంతో చురుగ్గా పనిచేసేదని..ప్రత్యేక జిల్లా ఏర్పడిన తర్వాత ఆ చురుకుదనం కరువైందంటూ విమర్శిస్తున్నారు.

## పనిచేయని సీసీ కెమెరాలు..

ఒక్క కెమెరా వంద పోలీసులతో సమానమంటూ ప్రచారం చేస్తున్న పోలీసులే వాటి పర్యవేక్షణను మరవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంగా ఏర్పాటయ్యాక పలు జంక్షన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కాని అవి పనిచేయడంలేదన్న ఆరోపణలున్నాయి. దొంగల ఆట కట్టించాలంటే నగర వ్యాప్తంగా సీసీ కెమెరాలను విరివిగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నా ఆ దిశగా పోలీసులు చర్యలు చేపట్టడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రామచంద్ర కాలనీ మూడు చోరీలు, కృష్ణ కాలనీలో బంగారం చోరీ, ప్రతిపాకలో రెండు చోరీలు, హౌసింగ్ బోర్డు కాలనీలో రెండు చోరీలు ఇలా చెప్పుకుంటూ పోతే పట్టణం మొత్తం దొంగల హస్తగతంలో ఉన్నట్లు వెల్లడవుతోందంటున్నారు.

## దొంగలతో చెట్టాపట్టాల్..

సీసీఎస్ విభాగంలో పనిచేసే కొంతమంది సిబ్బంది దొంగలతో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారనే అపవాదు ఉంది. నేర చరిత్ర ఉన్న దొంగల నుంచి నగదు రూపేనా.. వస్తు రూపేనా లబ్ధి పొందుతున్న కింది స్థాయి ఉద్యోగులు వారితో అంటకాగుతున్నట్లు ప్రచారం సాగుతోంది. రికవరీ చేసే విషయంలోనూ సదరు పోలీసులు చేతివాటం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎస్పై, సీఐ స్థాయి అధికారులు తనిఖీకి వస్తున్నారనే సమాచారాన్ని ముందుగానే దొంగలకు లీక్ చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పాత నేరస్థులపై నిఘా ఎంతవరకు పెట్టారనేది ప్రశ్నగానే మిగిలింది. జిల్లా కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఉన్న గత నేరస్థుల పనితీరును అంచనా వేయడంలో సీసీఎస్ పోలీసులు విఫలమయ్యారన్న వాదన వినిపిస్తోంది. గత నేరస్థులు దొంగతనాలు చేస్తున్నారా లేదా.. వారికి జీవనోపాధి ఉందా లేదా.. లేకుంటే ఏ విధంగా జీవనోపాధి కల్పించాలనే అంశాలపై సీసీఎస్ పోలీసులు ఆలోచించాల్సి ఉందంటున్నారు. అవసరమైతే దొంగలకు కౌన్సెలింగ్ ఇచ్చి వారిని సరైన మార్గంలో నడిపించే బాధ్యత సీసీఎస్ పోలీసులదే అంటున్నారు. .



# మ్యాచింగ్ గ్రాంట్ ఇప్పిస్తా..

**జిల్లా కో-ఆపరేటివ్ రిజిస్టర్ సంజీవరెడ్డి**
**ఘనంగా పొదుపు సంఘం మొదటి వార్షికోత్సవం**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తెలంగాణ పొదుపు, మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం బలోపేతానికి మ్యాచింగ్ గ్రాంట్ మంజూరు చేయిస్తానని జిల్లా కో-ఆపరేటివ్ రిజిస్టర్ సంజీవరెడ్డి హామీ ఇచ్చారు. లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్ లోని వ్యాపారస్తులు ఏర్పాటు చేసుకున్న తెలంగాణ పొదుపు, మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ మొదటి వార్షికోత్సవం శుక్రవారం చార్ బౌళిలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో సంఘం అధ్యక్షుడు బిట్ల కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా జిల్లా రిజిస్టర్ సంజీవరెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మి నేని రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బొమ్మి నేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాపార సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రమేష్ బాబు, చైల్డ్ వెల్ఫేర్ మాజీ చైర్మన్ మండల పరశు రాములు, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్, సంఘ సభ్యులు పాపని భాస్కర్, సామల రాజు, సూరయ్య, మురళి, ప్రకాష్ శేఖర్, మహేష్, హరి తదితరులు పాల్గొన్నారు.



## బస్తి దావఖాన సిబ్బందికి వేతనాలు విడుదల

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** బస్తి దావఖానలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వైద్యాధికారి, నర్సింగ్ ఆఫీసర్, సపోర్టింగ్ స్టాఫ్ కూ మూడు నెలల బకాయిలకు గాను రెండు నెలల వేతనాలను వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్ వి.కర్ణన్ శుక్రవారం విడుదల చేశారు. ఈ మేరకు జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## జయశంకర్ సార్‌కు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో శుక్రవారం జయశంకర్ సార్ 13వ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక అన్నారం చౌరస్తాలో ఏర్పాటు చేసిన ఆచార్య జయశంకర్ సార్ విగ్రహానికి విశ్వబ్రాహ్మణ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు, కుల సంఘాల నాయకులు, వ్యాపార సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రానికి, సమాజానికి జయశంకర్ సార్ చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావడానికి వారి పాత్రను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్ర, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు దేవరకొండ కృష్ణ ప్రసాద్, కార్యదర్శి సిరికొండ విక్రం కుమార్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్

### వీవైఏ అధ్యక్షుడు ఐలాపురం వేణుచారి



**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** తెలంగాణ ఎందుకు కావాలో ప్రజలకు, రాజకీయ నాయకులకు, మేధావులకు, విద్యార్థులకు, కళాకారులకు విశదీకరించిన గొప్ప మేధావి, అన్ని వర్గాలను ఉద్యమం వైపు కదిలించిన అపరజ్ఞాని ప్రొ.జయశంకర్ సార్ అని విశ్వబ్రాహ్మణ యూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఐలాపురం వేణుచారి అన్నారు. శుక్రవారం ప్రొ. జయశంకర్ సార్ స్మృతి వనంలో ఆయన వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వేణుచారి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో అనేక సదస్సులలో తెలంగాణ ఆవశ్యకతను క్లుప్తంగా ఆవిష్కరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సలెంద్ర రవీంద్రచారి, పెద్దోజు వెంకటాచారి, ఉపాధ్యక్షులు దూదికట్ల సర్వేశ్వరచారి, సిద్దోజు రాకేష్, మామిండ్లపల్లి రామాచారి, గంగోజుల నరేష్, పెద్దోజు షణ్ముఖచారి, ప్రముఖ జర్నలిస్టులు, తదితరులు పాల్గొని జయశంకర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## స్వరాష్ట్రానికై పరితపించిన వ్యక్తి జయశంకర్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ప్రొఫెసర్ జయశంకర్ తన తుది శ్వాస వరకు స్వరాష్ట్రం కోసం పరితపించారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం జయశంకర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భావజాల వ్యాప్తికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. స్వరాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను రాష్ట్ర ప్రజలకు తెలియపరచడంలో ఆయన పాత్ర అనిర్వచనీయమని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రొఫెసర్ జయశంకర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి చిందం రవి, మారపల్లి రాజు, మండల ఉపాధ్యక్షుడు మారపల్లి కట్టయ్య, రాజేందర్ నాగరాజు, ప్రవీణ్, నరేష్, రాజయ్య, ఎండీ సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రయోజనాలే లక్ష్యంగా పోరాడుదాం



### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రొఫెసర్ జయశంకర్ సార్ చూపిన బాటలో పయనిస్తామని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్13వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మృతి వనంలోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణంలో సైనికులమవుతామని, తెలంగాణే శ్వాసధ్యాసగా జీవించిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ నేత కేసీఆర్‌కు స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో అండగా, దిక్సూచిగా నిలిచిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఏకశిలా పార్కును ప్రొఫెసర్ జయశంకర్ పేరుతో స్మృతి వనంగా మార్చడం జరిగిందని తెలిపారు.

ఆమహనీయుని ఆశయాల సాధనకు ముందుకు సాగుదామన్నారు. నాడు ఉద్యమంలో పదిమంది నుంచి కోట్లాది మందిని స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో కార్యోన్ముఖులను చేసిన మహనీయుడని ఆయన అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో తెలంగాణ సమాజానికి జరిగిన అన్యాయాన్ని వివరించిన ఉద్యమ రథసారధి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్యాయాన్ని ఎదురించిన ధీరుడు జయశంకర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణా సిద్ధాంతకర్త డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ 13 వ వర్ధంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం ఏకశిలా పార్ లోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికిన మహానుభావుడు జయశంకర్ అని కొనియాడారు. సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడంతో పాటు జనాన్ని జాగృతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, తుది శ్వాస వరకు తెలంగాణ కోసమే పరితపించారని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, లీగల్ సెల్ చైర్మన్ తోట వెంకట రాజ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, మాజీ కార్పొరేటర్లు వీరగంటి రవీందర్, మాధవి రెడ్డి, చీకటి ఆనంద్, నలుబోల సతీష్, డివిజన్ అధ్యక్షులు వల్లాపు రమేష్, పలడుగుల ఆంజనేయులు, అన్నేశ్వరపు సురేందర్, గుంటి స్వప్న, సింగారపు రవి ప్రసాద్, తాళ్లపల్లి మేరీ, కోడిపాక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెలంగాణ సమాజం మరువలేని మహా మనిషి జయశంకర్ సార్ అని సీపీఐ నేత బి.అజయ్ సారథి అన్నారు. శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమం సీపీఐ జిల్లా కార్యాలయం వీరభవన్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ సమాజాన్ని ముందుకు నడిపించడంలో జయశంకర్ సార్ పాత్ర మరువలేనిది అన్నారు. తెలంగాణకు జయశంకర్ నిజమైన జాతిపిత అని కొనియాడారు. ఆరోజు ఉద్యమంలో తెలంగాణ సమాజం వెనుక నిలబడి ఆంధ్ర పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా విద్యార్థులను తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలను పోరాటం వరకు నడిపిన మహా మనిషి జయశంకర్ సార్ అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ వెనుకబడిపోయిందని, నాటి నుంచి నేటి తన వాణిని వినిపించిన జయశంకర్ ను తెలంగాణ సమాజం తమ గుండెల్లో పెట్టుకుందన్నారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం జయశంకర్ ను మరిచిందన్నారు. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడమే తప్ప జయశంకర్ ను గుర్తించలేదన్నారు. అయినా నాలుగు కోట్ల మంది ప్రజల గుండెల్లో జయశంకర్ ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, దేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, తండా సందీప్, వెలుగు శ్రవణ్, బానోతు లింగ్యా నాయక్, మాగం లోకేష్, మంద శంకర్, కొమ్ము నారాయణ, సిలువేరు వికాస్, తండ సందీప్, వినయ్, వెంకన్న, తేజావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్




**వరంగల్ వాయిస్, ములుగు :** గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని , స్వయం ఉపాధిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరీష్, ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, విద్య, వైద్య తదితర సదుపాయాల వివరాలను అధికారులను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ తెగల సాంఘిక-ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని, జిల్లాలో షెడ్యూల్డ్ తెగల హక్కుల పరిరక్షణకై అధికారులు కృషి చేయాలని, షెడ్యూల్డ్ తెగల సాంఘిక - ఆర్థిక అభివృద్ధికి వివిధ ప్రణాళికల రూపకల్పనకు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రూపొందించిన ప్రణాళికలను షెడ్యూల్డ్ కులాల వారికి అందేవిధంగా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ ములుగు జిల్లాను అధికారుల సమన్వయం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాలు ములుగు జిల్లాలోనే ఉన్నాయని, వాటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరచడం ద్వారా స్థానిక గిరిజన యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఏకో టూరిజం కారిడార్ గా ఏర్పాటు చేస్తామన్నారు. ముందుగా జిల్లా కలెక్టరేట్ కు విచ్చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ కు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మొక్కను అందజేసి ఆహ్వానించారు. అంతకుముందు వైటీసీ జాకరం ట్రైబల్ యూనివర్శిటీని జాటోతు హుస్సేన్ సందర్శించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జి పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఐటీడీఏ అసిస్టెంట్ ఏపీఓ వసంతరావు, డీఎంహెచ్ఓ అప్పయ్య పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

## సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య




**వరంగల్ వాయిస్ మహబూబాబాద్ :** కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకుపై ఉద్యమాలకు సిద్ధం కావాలని, రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య కోరారు. శుక్రవారం స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్ లో జరిగిన పార్టీ జిల్లా విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిందని, గతం కంటే ప్రజాదరణ తగ్గిందని, సీట్లు తగ్గాయని, తగ్గడానికి కారణాలు బీజేపీ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని ఆయన అన్నారు. జీఎస్టీ, పెద్ద నోట్ల రద్దు, రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాల వల్ల దేశంలో బీజేపీకి ప్రజల్లో బలం తగ్గిందని, 400 సీట్లు వస్తాయనుకున్న బీజేపీకి 240 మాత్రమే వచ్చాయని, తన ఎన్డీఏ కూటమి కలుపుకుంటే 292 సీట్లు వచ్చాయని, ఆయన రాజ్యాంగాన్ని మార్చడానికి పూనుకున్న మోడీ ప్రభుత్వం వ్యతిరేకంగా ప్రజలు తగిన విధంగా తీర్పు ఇచ్చారని నాగయ్య తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, వంద రోజులు పూర్తి అవుతున్న ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ అమలు చేయలేదని, నాట్ల సీజన్ కాబట్టి రుణమాఫీని వెంటనే అమలు చేయాలని కోరారు. పెన్షన్లను కూడా పెంచలేదని, వాటిని వెంటనే పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, అల్వాల వీరయ్య, శెట్టి వెంకన్న, ఆకుల రాజు, గునగంటి రాజన్న, మండ రాజన్న, సమ్మెట రాజమౌళి పాల్గొన్నారు.

# దేశ పటంపై అవగాహన లేని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఒక శాసనసభ్యురాలిగా ఉన్న యశస్విని రెడ్డికి కనీసం మన దేశ పటంపైన కూడా అవగాహన లేకపోవడం దురదృష్టకరమని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే ఎక్స్ లో పోస్ట్ చేసిన పోస్టర్ లో కాశ్మీర్ ను పాకిస్థాన్ లో చూపెట్టడం దుర్మార్గమని తెలిపారు. అమెరికా నుంచి వచ్చిన కదా అని అమెరికా వాళ్లు చూపించే పటాన్ని వాడితే ఇలానే ఉంటదని ఎద్దేవా చేశారు. మన దేశం సూచించే పటాన్ని మాత్రమే వాడాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని యశస్విని రెడ్డికి సోషల్ స్టడీస్ లో స్పెషల్ కోచింగ్ ఇప్పిస్తే బాగుంటదని సలహా ఇచ్చాడు. లేకపోతే ఈమె ఇలానే చేస్తూ పోతుంటే కాశ్మీర్ ను పాకిస్థాన్ లో చూపెట్టడమే కాంగ్రెస్ విధానం అని ప్రజలు భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఉన్న వారికి కేవలం డబ్బులు ఉంటే సరిపోదు. దేశం పట్ల ఒక బాధ్యత, నడవడికలో పరిణతి కూడా ఉండాలన్నారు. ఒక యువతిగా చిన్న వయసులో శాసనసభ్యురాలిగా ఎన్నికైనందుకు అందరూ సంతోషపడ్డారు. యువతకు ఆదర్శంగా ఉంటుందని ఆశించారు. కానీ, గత కొద్దికాలంగా ఈమె అవగాహన రాహిత్యం చూసి అందరూ తలలు పట్టుకుంటుంటున్నారని అన్నారు. జరిగిన పొరపాటుకు క్షమాపణ చెప్పి మరోసారి ఇలా జరగకుండా జాగ్రత్తపడాల్సిందిగా యశస్వినికి విజ్ఞప్తి చేశారు.

# రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వరంగల్ వాయిస్, మల్హార్ :** కాటారం 33 కేవీ విద్యుత్ లైన్ మరమ్మత్తులు, ట్రీ కట్టింగ్ కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు మండలంలోని కొయ్యూరు, మల్లారం, రుద్రారం, తాడిచెర్ల, పెద్ద తూండ్ల సబ్ స్టేషన్లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కొయ్యూరు ఏఈ సంపత్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి, విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.

# 24న మండల సర్వసభ్య సమావేశం

**వరంగల్ వాయిస్, మల్హార్ :** ఈ నెల 24వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు మల్హార్ మండల సర్వసభ్య సమావేశం మండల కేంద్రమైన తాడిచెర్లలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగునని ఎంపీడీవో శ్యామ్ సుందర్ తెలిపారు. ఎంపీపీ చింతలపల్లి మల్హాల్ రావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఈ సందర్బంగా వారు కోరారు.

# ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను మూసి వేయాలి

## ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



**వరంగల్ వాయిస్, కేయూ :** అధిక ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను మూసి వేయాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలో ఏబీఎస్ఎఫ్ కేయూ అధ్యక్షుడు దూడపాక నరేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యతిథిగా ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి భారీ మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్న కానీ, విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రైవేట్ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. ఒక బ్రాంచికి పర్మిషన్ తీసుకొని అనేక బ్రాంచ్ లు ఓపెన్ చేసి అడ్మిషన్స్ తీసుకొని ఇరుకు గదుల్లో విద్యార్థులకు తరగతులు నిరహిస్తూ విద్యార్థులకు అన్యాయం చేయడం జరుగుతుందని మంద నరేష్ అన్నారు. జిల్లాలో దోబీ, పుస్తకాలు, యూనిఫామ్, ఇతర సామాగ్రి పేరుతో అధిక ఫీజులు వసూల్ చేస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల ముందు ఆందోళన చేస్తామన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి విద్యార్థి తల్లిదండ్రులకు అండగా ఉండి, ప్రైవేట్ విద్యా సంస్థల మీద చర్యలు తీసుకోకుంటే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ కేయూ ఇంచార్జి మచ్చ పవన్ కళ్యాణ్, కేయూ ఏబీఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు హర్షం చరణ్, భరత్, అశోక్, కిరణ్, నవీన్, సురేష్, వినయ్, జితేష్, మంజునాథ్, నాగరాజు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తమ తమ పరిసర ప్రాంతాలలోని ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండడం వలన దోమలు పుట్టుక వచ్చి ప్రజల్ని అనారోగ్య పాలు చేస్తున్నాయని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ప్రతి శుక్రవారం నాడు డ్రై డే కార్యక్రమంలో సందర్భంగా శుక్రవారంకొత్త కుమ్మర వాడల్లోని ఖాళీ స్థలంలో మురుగునీరు నిలిచి ఉన్న నీటిలో మహానగర పాలక సంస్థ మలేరియా విభాగం ఆధ్వర్యంలో కార్పొరేటర్ మరుపల్ల రవి గుంతలలో ఆయిల్ బాయిల్ వేసి ప్రజలనుదేశించి మాట్లాడారు. ఖాళీ స్థల యజమానులు వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకొని గుంతలలో మొరం నిప్పుకోవాలని కోరారు. తమ తమ ఇండ్లలో ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అక్కరకు రాని వస్తువులలో వర్షం నీరు నిల్వ ఉన్నచో వెంటనే పారబోయాలన్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున పలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనారోగ్యానికి గురైతే వెంటనే డాక్టర్లను సంప్రదించి వైద్యం పొందాలన్నారు. డ్రై డే కార్యక్రమంలో మలేరియా హెల్త్ ఇన్ స్పెక్టర్ మధుకర్, హెల్త్ అసిస్టెంట్ శివకుమార్, స్థానికులు ఆవునూరి కృష్ణమూర్తి, ఆవునూరి సునీత, వరలక్ష్మి, యాకూబ్, సిబ్బంది ప్రదీప్, సరిత, కిరణ్, అనిల్ కుమార్, నాగరాజుఉన్నారు.

# రిజిస్ట్రేషన్ శాఖ వెబ్ సైట్‌లో ఇంకా పాత అడ్రసే




**వరంగల్ వాయిస్, మల్హార్ :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేసి పది నెలలు కావస్తున్నా ఆ శాఖ నిర్వహిస్తున్న వెబ్ సైట్ లో కార్యాలయ చిరునామా మార్చక పోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2016లో భూపాలపల్లి నూతన జిల్లా ఏర్పాటు అయినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ సేవలు మాత్రం ములుగులోనే నిర్వహించేవారు. ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం గత సంవత్సరం ఆగస్టు లో భూపాలపల్లిలో నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేసింది. కార్యాలయం ఏర్పాటు అయ్యి పది నెలలు గడుస్తున్నా ఆ శాఖ నిర్వహిస్తున్న వెబ్ సైట్ లో మాత్రం కార్యాలయ అడ్రస్ ఇంకా ములుగు కార్యాలయ అడ్రెస్సే దర్శనం ఇస్తుంది. దీంతో సరైన అడ్రస్ తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెబ్ సైట్ లో భూపాలపల్లి నూతన కార్యాలయ చిరునామా అప్డేట్ చేయాలని పలువురు కోరుతున్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**వరంగల్ వాయిస్, మల్హార్ :** అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమ కారులు శుక్రవారం మల్హార్‌రావు మండల కేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతలపల్లి మల్హాల్ రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. తమ డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎంపీపీకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలోజు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షు బోయిని రాజయ్య యాదవ్, మల్హార్ రావు మండల అధ్యక్షుడు ముడితనపెల్లి ప్రభాకర్, మహిళా అధ్యక్షురాలు బండారి యశోద, ప్రధాన కార్యదర్శి బూడిద సతీష్, ఉపాధ్యక్షుడు చొప్పరి రాజు, ఉద్యమ కారులు జునగరి పద్మ, కోండ్ర సారయ్య, షేక్ చాంద్ పాషా, కోట నవీన్, బండారి శంకరయ్య, ఆకుల సదానందం, ఆకుల రాజేశం, గుంటుకు వసంత తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమాజ నిర్మాణానికి పనిచేయాలి



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిశుక్రవారం కేంద్ర సంక్షేమ శాఖ కేంద్ర బృందం సందర్శించింది. బృందంలోని సభ్యులు డాక్టర్ వరుణ్, డాక్టర్ కిరణ్ రెడ్డి ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్నఆరోగ్య సేవలను అడిగి తెలుసుకున్నారు. మాతా, శిశు, ఆరోగ్య సంరక్షణ, ఎన్సీడీ, లెప్రసీ, మలేరియా, డెంగీ కార్యక్రమాల పనితీరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో వివిధ వ్యాధుల రక్త పరీక్షలను అందిస్తున్న మందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తూ ప్రణాళికలను అమలుపరచినట్లు తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య సమాజ నిర్మాణానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాలరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భరత్ కుమార్, జిల్లా ఎన్సీడీ సూపర్వైజర్ రేవూరి ప్రకాష్ రెడ్డి, డీపీఓ అర్చన, పబ్లిక్ హెల్త్ మేనేజర్ జన్నుకర్నూల్, ఫార్మసిస్ట్ అనిల్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రజియా, అకౌంటెంట్ స్వర్ణలత, ఏఎన్ఎంలు జ్యోతి, శోభ, అమృత, అశ్విని, నిహారిక, సుల్తానా, సిబ్బంది కుమార్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ చింతలపల్లి మల్హల్ రావు పాల్గొని యోగావల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోనే శ్రీనివాస్ రావు, ఆయా గ్రామాల ప్రజలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడికి యోగా దివ్య ఔషధం

### 4వ బెటాలియన్‌లో ఘనంగా యోగ డే



**వరంగల్ వాయిస్, మామునూర్ :** పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నాలుగో బెటాలియన్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని"ది ఆర్ట్ ఆఫ్ లివింగ్" సభ్యుల సహకారంతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కమాండెంట్ మాట్లాడుతూ యోగా భారత దేశంలో ఉద్భవించిన భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక అభ్యాసనమే 'యోగా' అని, యోగా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందన్నారు. ఇది రోజువారి పని ఒత్తిడికి, మానసిక ఒత్తిడికి యోగా మంచి దివ్య ఔషధంగా పనిచేస్తుందన్నారు. కావున సిబ్బంది అందరూ ప్రతిరోజు యోగా, మెడిటేషన్ చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్, వీరన్న, రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు శోభన్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, అశోక్, వెంకటేశ్వర్లు, కృష్ణ, అధికారులు, సిబ్బంది, ట్రైనీ కానిస్టేబుల్ పాల్గొన్నారు

## కివి పాఠశాలలో యోగా డే..




**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించి అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ ప్రాంతంలోని కివి పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొని యోగాసనాలు వేస్తూ యోగా ప్రాముఖ్యతను, నిత్యజీవితంలో యోగా వలన కలిగే లాభాలను ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిత్యజీవితంలో యోగ ఒక భాగంగా ఉండాలని, విద్యార్థులందరూ దానిని నేర్చుకుని నిత్యజీవితంలో ఉపయోగించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, యోగా టీచర్ రవితేజ, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## యోగా జీవితంలో భాగం కావాలి




**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్‌లోని 10(టి) బెటాలియన్, 4(టి) ఏయిర్ ఎస్ క్యూఎన్ నిర్వహించిన ఈవెంట్‌లో 50 మంది బాలికలు, 85 మంది బాలురులతో కూడిన ఎన్సీసీ ఆర్మీ, ఎయిర్ వింగ్ క్యాడెట్‌లు చురుగ్గా పాల్గొన్నారు. యోగా మాస్టర్ బి.రఘుపతి జీవితంలో యోగా ప్రాముఖ్యతను వివరించారు. సూర్య నమస్కారంలోని 12 ప్రాథమిక ఆసనాలను ప్రదర్శించి పిల్లలకు మార్గనిర్దేశం చేశాడు. ప్రతి ఆసనం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి స్పష్టమైన అవగాహన కల్పనకు పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వరంగల్‌లో జరిగిన కార్యక్రమంలో ఏయిర్ వింగ్ క్యాడెట్‌లు పాల్గొన్నారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎన్సీసీ ఎయిర్ కమోడోర్ వీఎం రెడ్డి వరంగల్ గ్రూపులోని క్యాడెట్లను ప్రేరేపించడానికి తన విశేష కృషి చేశారు. సచిన్ నింబాల్కర్, వీర్ చక్ర, ఏఎన్ఓఎస్ లతో పాటు సంబంధిత బెటాలియన్ల కమాండింగ్ అధికారులు పాఠశాలలోని క్యాడెట్లను, ఫస్ట్ ఆఫీసర్ ఎస్.రాధా కృష్ణన్, ఆఫీసర్ క్యాడెట్ అఖిల్ వారి ప్రయత్నాన్ని అభినందించారు. అకడమిక్ ప్రిన్సిపాల్ వీవీవీ నవీన్ కుమార్, అడ్మిన్ ప్రిన్సిపాల్ టి.పవన్ కుమార్ కృషి చేసిన క్యాడెట్లను అభినందించారు. దర్శకుడు డా.గిర్రెం భరద్వాజ నాయుడు, జనరల్ మేనేజర్ ఎ.ప్రభు కుమార్ క్యాడెట్‌లు వారి ఆరోగ్య స్పృహ, యోగిక జీవన విధానాన్ని అలవరచుకున్నందుకు వారిని మెచ్చుకున్నారు.

# యోగా సాధనతో మానసిక ప్రశాంతత

### కమలాపూర్ ఎంజేపీలో ఘనంగా యోగా డే



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** ప్రతి ఒక్కరిలోనూ మానసిక ప్రశాంతత పెంచేందుకు యోగా దోహదపడుతుందని హనుమకొండ జిల్లా కమలాపూర్ బాలుర మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఓదెల మల్లయ్య అన్నారు. యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో పాఠశాల ఆవరణలో యోగాసనాలు వేయించి సుమారు గంటన్నర పాటు యోగా సాధన చేశారు. పద్మాసనం, వృక్షాసనం, చక్రాసనం, వక్రాసనం, దందాసనం, త్రికాసనం పశ్చిముత ఆసనం, అశ్వ సంచల ఆసనం, ఆంజనేయ ఆసనం, ఉత్కంఠ ఆసనం వివిధ ఆసనాలను విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఓ మల్లయ్య



మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రతిఒక్కరూ ఒత్తిళ్లకు గురవు తున్నారని, అటువంటి ఒత్తిళ్ల నుంచి బయటకు వచ్చేందుకు యోగా దోహదప డుతుందన్నారు. ప్రతీ రోజూ క్రమం తప్ప కుండా వ్యాయామం, యోగా సాధన చేయాలన్నారు. యోగాతో పాటు ధ్యానం కూడా సాధన చేయాలన్నారు. యోగా సాధన చేయడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ రజిత, డిప్యూటీ వార్డెన్ రమేష్, ఏఎన్ఓ విజయ్, ఉపాధ్యాయులు రవి, పీటీలు ఒస్కుల నాగరాజు, పాక వెంకటేష్, పబ్బు అశోక్, శ్రావణ్, ఈ.వెంకటేష్, సీహెచ్ నాగరాజు, చిరంజీవి, కె.సతీష్, డి.భిక్షపతి, వి.సతీష్, ఎస్ నాగారాజు, జక్కు భిక్షపతి, అబ్దుల్ రశీద్, చంటి, మల్లేశం, మోహన్, అజీమ్, భారతి, స్రవంతి, విజయ, మమత తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌ను యోగా గురువుగా మార్చిన ఘనత మోడీదే

### బీజేపీ నేత డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల పట్టణంలోని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రముఖ యోగా గురువు కోలుగూరి రాజేశ్వర రావు ఆధ్వర్యంలో యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, యోగ సాధకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని యోగా గురువుగా తీర్చిదిద్దిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందని అన్నారు. ఎందుకంటే సెప్టెంబర్ 14, 2014న జరిగిన సమావేశంలో యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలని మోదీ ప్రస్తావించారు. అదే సంవత్సరం డిసెంబర్ 11, 2014న ప్రధానమంత్రి మోదీ ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితి అసెంబ్లీ ఆమోదించడంతో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడానికి జూన్ 21ని ఎంచుకోగా, ఈ ప్రతిపాదనకు 177 దేశాలు మద్దతు తెలిపాయని, అప్పటి నుంచి ప్రతి ఏటా ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. యోగాసనాలు చేస్తే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని, అంతేకాకుండా మానసిక ప్రశాంతత, మనస్సు చురుకుగా ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ప్రజలందరూ ఎక్కువగా జిమ్ వర్కౌట్స్ కంటే యోగాసనాల పైనే శ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగబండి విద్యాసాగర్, డాక్టర్ శ్రీనివాస చారి, డాక్టర్ చందు తదితరులు పాల్గొన్నారు.

## యోగా జీవితానికి ప్రకృతి సిద్ధమైన శక్తి




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఆధునిక సమాజపు పోకడలకు లొంగిపోయి, అనారోగ్యంతో కునారిల్లుతున్న మనిషికి యోగా ప్రకృతి సిద్ధమైన శక్తిని అందిస్తుందని జిల్లా అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, అతి చిన్న వయసులోనే రోగాలకు గురవుతున్న ప్రమాద పరిస్థితులు నెలకొన్న నేటి పరిస్తితులలో యోగా, సూర్య నమస్కారాలు, నడక వంటివి మన దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. చిన్ననాటి నుంచి యోగా సాధన అలవాటు వలన శారీరక, మానసిక సత్తువ కలిగి, జీవితంలో రాణిస్తారని అయన పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన పోలీసుల యోగ సాధన చేశారు. అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య గురుత్వంలో, ఏఆర్ డీఎస్పీ నేతృత్వంలో అధికారులు, సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ పోలీసులు, యోగ సాధన చేశారు. అదనపు ఎస్పీ తన సిబ్బందితో కలిసి గంటన్నర పాటూ యోగ, సూర్య నమస్కారాలు చేస్తూ, యోగా విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇందులో ఎటువంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ శరవయ్య, ఆర్ఐలు భాస్కర్, సోములు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పదవ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఏవీవీ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థులకు యోగ, మెడిటేషన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భుజంగ రెడ్డి మాట్లాడుతూ యోగాసనాలు, మెడిటేషన్ ద్వారా శారీరక, మానసిక రుగ్మతలు తొలిగి పోతాయని, కాబట్టి విద్యార్థులు తప్పనిసరిగా యోగా చేసి ఏకాగ్రత పెంపొందించుకోవాలన్నారు. డాక్టర్ గోపి మాట్లాడుతూ యోగ ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని చెబుతూ విద్యార్థులకు మెడిటేషన్, ప్రాణాయామంపై శిక్షణ ఇచ్చారు. కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, మన ఋషులు ప్రపంచ మానవాళికి అందించిన గొప్ప సంజీవిని (ప్రాణదాత )యోగ అని తెలిపారు. దీనిని నేడు సుమారు 200 దేశాలలో యోగా దినోత్సవం జరుపుకుంటున్నారని, ఇది మనకు ఎంతో గర్వకారణమన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ శ్రీధర్, ఎస్.సంజీవ, శ్రీనివాస్, చండీశ్వర్, సీనియర్ వలంటీర్లు ఫయాజ్, శ్రీజె తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం.డేవిడ్ తో కలిసి వైద్యాధికారులతో, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ, మున్సిపల్, విద్యాశాఖ, సంక్షేమ శాఖ,సంక్షేమ హాస్టళ్ల అధికారులు సమన్వయం చేసుకుంటూ సీజనల్ వ్యాధులను అరికట్టాలని సూచించారు. పారిశుధ్య నిర్వాహణ పనులను సక్రమంగా చేపట్టి ప్రజలు డెంగీ, మలేరియా, చికున్‌గున్యా లాంటి వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. డ్రెయినేజీలు ఎప్పటికప్పుడు శుభ్ర పరచాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి ట్యాంకులను శుభ్ర పరిచి క్లోరినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని సూచించారు. నీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిలువ ఉండే చోట ఆయిల్ బాల్స్ వేయాలని, దోమలు రాకుండా ఫాగింగ్ చేయాలని తెలిపారు. వారానికి రెండు రోజులు డ్రై డే పాటించాలని అన్నారు. వర్షాకాలంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటివి పూర్తి నియంత్రణలో ఉండేలా చూసుకోవాలని ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత లోపించడం, దోమలు, ఈగలు వ్యాప్తిచెందడం కారణంగా వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉందని కావున దీన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండడం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులకు కారణమవుతాయని అలా జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రోగ్రాం అధికారులు సందర్శన ప్రణాళికలు రూపొందించుకొని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రోజు వారీగా యాక్షన్ ప్లాన్ నివేదికలు రూపొందించి అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి, డిప్యూటీ సీఈఓ నర్మద, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య, సంక్షేమ అధికారి వరలక్ష్మి, డీపీఓ హరిప్రసాద్, ఎస్సీ, మైనారిటీ శాఖల అధికారులు బాలరాజు, శ్రీనివాసరావు, డీఈఓరామారావు, మిషన్‌భగీరథ ఈఈ ఎం.కిషన్ రెడ్డి, అడిషనల్ డీఆర్ డీఏ శాంతి కుమారి, డిప్యూటీ డీఎంహెచ్ఓ అంబరీష్, మహబూబాబాద్, తొర్రూరు మునిసిపల్ కమిషనర్లు నరేందర్, నరేష్ రెడ్డి, రంజిత్, ప్రోగ్రాం అధికారులు బిందు శ్రీ, డాక్టర్ సుధీర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, హెల్త్ ఎడ్యుకేటర్లు కేవీ రాజు, పురుషోత్తం, డీడీఎం రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## రైతు రుణ మాఫీపై మంత్రి తుమ్మలను కలిసిన మార్నేని రవీందర్ రావు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర సహకార ఎపెక్స్ బ్యాంక్ (టీఎస్ సీఏబీ) పాలకవర్గ సభ్యులు మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన శుక్రవారం సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుని కలిసి రైతు రుణ మాఫీ గురించి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సహకార బ్యాంకుల్లో ఋణం తీసుకున్న 7,74,833 రైతులకు రుణమాఫీపై శుక్రవారం టెస్కాబ్ నుంచి ప్రభుత్వానికి నివేదికలు అందించారు. దీనివల్ల రాష్ట్రంలోని రైతులకు లబ్ధి చేకూరుస్తుందని, త్వరలో దీనిపై తగు నిర్ణయాలు తీసుకోవాలని మంత్రిని అభ్యర్థించారు. ఈ విషయంలో మంత్రి సానుకూలంగా స్పందించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనికి గాను పాలకవర్ష సభ్యులు, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, సహకార శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందులో తాండూర్ ఎమ్మెల్యే బి.మనోహర రెడ్డి, టెస్కాబ్ ఉపాధ్యక్షులు కొత్తకుర్మ సత్తయ్య, మెదక్ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ఆదిలాబాద్ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మహబూబ్ నగర్ డీసీసీబీ చైర్మన్ కొరమోని వెంకటయ్య, వరంగల్ డీసీసీబీ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** హెూటల్ మేనేజ్ మెంట్ లో డిప్లొమా లేదా డిగ్రీ లేదా హెూటల్ పరిశ్రమలో ఫుడ్ అండ్ బెవరేజెస్ సర్వీస్ చేసి అనుభవం కల్గి ఉండి 22 నుంచి 27 సంవత్సరాల వయసు, పాస్ పోర్ట్ ఉన్న అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థలో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ హైదరాబాద్" వారి ద్వారా జపాన్ లో నెలకు రూ.1 నుంచి 1.5 లక్షల వరకు ఆకర్షణీయమైన సాలరీ ప్యాకేజీతో ఉద్యోగ అవకాశాలున్నాయని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆర్డీఎస్వీ రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సురక్షితమైన, చట్టబద్దమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్ మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలో TOMCOM అభ్యర్థులకు సహాయం చేస్తుందని, ఆసక్తి , అర్హత గల అభ్యర్థులు TOMCOM వెబ్‌సైట్ www.tomcom.telangana.gov.in% లేదా TOMCOM మొబైల్ యాప్ లో నమోదు చేసుకోగలరని, మరిన్ని వివరాల కోసం TOMCOM 8125251408 ఫోన్ నెంబర్లో సంప్రదించగలరని అన్నారు. జపనీస్ భాషపై రెసిడెన్సియల్ శిక్షణ, జపాన్ లో పని చేయడానికి అవసరమైన అదనపు వృత్తి పరమైన నైపుణ్యాలు సెలెక్ట్ అయిన అభ్యర్థులకు అందించబడునని, ఈ అవకాశాన్ని అభ్యర్థులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# నీట్ పరీక్ష నిర్వహణ, ఫలితాలపై విచారణ జరిపించాలి

## ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర కమిటీ




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య, తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం మియాపూర్ ఎంఎ ఆఫీసులో ఏఐఎఫ్ డీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్ డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ జూన్ 4న విడుదలైన నీట్ యూజీ-2024 ఫలితాలు తప్పుల తడకగా ఉన్నాయి. 67 మంది విద్యార్థులు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకును సాధించారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టీఏ)ప్రకటించింది. దీనిలో 8 మంది విద్యార్థులు ఒకే సెంటర్ కు చెందిన వాళ్లు ఉండడం గమనార్హం. అదే విధంగా పరీక్షలో కొంతమంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించారు. నీట్ పరీక్షలో ప్రతి సరైన సమాధానానికి నాలుగు మార్కులు, అదేవిధంగా తప్పుడు సమాధానికి ఒక నెగిటివ్ మార్కింగ్ ఉంటుంది. 720 పూర్తి మార్కులు సాధించిన విద్యార్థులు 68 మంది ఉన్నప్పుడు దాని తర్వాత వచ్చే ర్యాంకుల విద్యార్థులు వారి పూర్తి స్కోరు ఒక ప్రశ్నకు సమాధానం అసలే ఇవ్వకపోతే 716 మార్కులు సాధించి ఉండాలి. లేదా ఒక ప్రశ్నకు తప్పుడు సమాధానం ఇస్తే 715 మార్క్ లు వచ్చి ఉండాలి. కానీ తర్వాతి ర్యాంకులలో వచ్చిన విద్యార్థులు 719, 718 మార్కులు సాధించారని ఎన్ టీఏ ప్రకటించిన ఫలితాలల్లో వెల్లడవుతుంది. అంటే మార్కుల ప్రకటనలో ఎన్ టీఏ డొల్లతనాన్ని తెలియజేస్తుంది. పరీక్ష నిర్వహణ సమయంలో సమయం కోల్పోయిన విద్యార్థులకు గ్రేస్ మార్కులను కలిపామని, అందుకే 719, 718 మార్కులు కూడా రావచ్చని ఎన్ టీఏ ప్రకటించింది. కానీ, దేని ఆధారంగా, ఏ మెథడ్స్ ను ఉపయోగించి గ్రేస్ మార్కులు ఇచ్చారో స్పష్టత లేదు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే. దేశవ్యాప్తంగా వస్తున్న విద్యార్థుల ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని పరీక్షను వెంటనే రద్దుచేసి తిరిగి నిర్వహించాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో నూతనంగా ఎన్నికైన బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించరు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ డీఎష్ అధ్యక్షుడు పల్లె మురళి, ఏఐఎఫ్ డీఎస్ పెద్దారపు రమేష్, ఏఐఎఫ్ డీఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాష్ట్ర కమిటీ సభ్యులు జన్ను రమేష్, టెంకటి కుమార్, మార్త నాగరాజ్, ఉన్నారు.

## ఘనంగా మొలుగూరి భిక్షపతి పుట్టినరోజు వేడుకలు



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు రోగులకు బ్రేడ్డు, పాలు, అరటి పండ్లు పంపిణీ చేశారు. పరకాల నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఎన్నో మంచి పనులు చేస్తున్న మొలుగూరి భిక్షపతి చిరకాలం అందరి మదిలో ఉంటారని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ముందు ముందు పేదప్రజలకు మరెన్నో సేవలు చేసే భాగ్యం కల్గించాలని ఆ దేవుడిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సిలివేరు చిరంజీవి, చెమ్మల రవి, సాయి చందు, దొగ్గేల శ్రవణ్, మునుకుట్ల నాగరాజు, మొలుగూరి సాయి తరుణ్, కందుకూరి పవన్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ వద్దిరాజు పెళ్లిరోజు వేడుకలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వరంగల్ పోచమ్మ జంక్షన్ లో వద్దిరాజు రవిచంద్ర యువసేన, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుమారు 300 మందికి ఆలు బిర్యానీ ప్యాకెట్స్, పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సదాంత్, తాళ్లపెల్లి రమేష్, పుష్ప తలయ, సిరిమల్ల కిరణ్, ఎరుకొండ వినయ్, నాగపూరి రమేష్, జనగాం మణికంఠ, షారు, మాజ్.సంతోష్, చిన్న, శ్రీనివాస్, ప్రశాంత్, మధు, క్రాంతి పాల్గొన్నారు.

### మదర్ థెరిస్సా ఆశ్రమంలో..

కాశిబుగ్గ సొసైటీ కాలనీ మదర్ థెరిస్సా మానసిక వికలాంగుల ఆశ్రమంలో వద్దిరాజు రవిచంద్ర యువసేన ఆధ్వర్యంలో ఆశ్రమంలోని మానసిక వికలాంగులచే కేక్ కట్ చేపించి అన్నదానం, పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు సిస్టర్ మరియా, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహాన్ని తక్షణమే ప్రారంభించాలి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** మండలంలోని చిలుకోడు గ్రామ సమీపంలో ఉన్న మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం 2019లో ప్రారంభించిన నేటికి అందులో తాగునీరు, కరెంట్ సదుపాయాలు కల్పించలేదని ఎస్ఎఫ్ఐ మండల ఇంచార్జి గుగులోతు సూర్య ప్రకాష్ ఆగ్రహించారు. ఈ కారణంతో గత నాలుగు సంవత్సరాలుగా మండలంలోని బాలికలకు వసతి గృహ సదుపాయాలు అందక బస్సు, ఆటోల్లో ఆప్ అండ్ డౌన్ చేయాల్సి వస్తుందని విమర్శించారు. హాస్టల్ చుట్టూ మొక్కలతో అడవి లాగా మారిన పరిస్థితి ఉందని, వీటిపై అనేక మర్లు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డీఈఓ రామారావు తక్షణమే సస్పెండ్ చేయాలని సూర్య ప్రకాష్ డిమాండ్ చేశారు. బాలికల వసతి గృహాన్ని తెరిపించాలని, లేకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సింహాద్రి, రాజేష్, నేహా, అనితా విద్యార్థినిలు పాల్గొన్నారు.



# డాన్-3లో రణ్‌వీర్‌తో కియారా

గతేడాది 'సత్యప్రేమ్ కీ కథా' సినిమాతోనే సరిపెట్టుకున్న బాలీవుడ్ కథానాయిక కియారా అడ్వాణీ.. ఈ ఏడాది ఆ లోటును తీర్చడానికి వరుస సినిమాలతో రావడానికి ముస్తాబవుతోంది. త్వరలో 'గేమ్ ఛేంజర్'తో ప్రేక్షకులను పలకరించనున్న ఈ భామ.. రణ్‌వీర్ సింగ్‌తో 'డాన్ 3' కోసం జతకట్టిన సంగతి తెలిసిందే. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఫర్హాన్ అక్తర్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను వచ్చే ఏడాదిలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు దర్శకుడు. పరిశ్రమకు పరిచయమవుతున్న ఈ నయా డాన్ పాత్రను మునుపెన్నడూ చూడని విధంగా తీర్చిదిద్దుతున్నారట. మొదటి షెడ్యూల్‌లో భాగంగా ఈ సినిమాకే కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం 'సింగమ్ అగైన్' చిత్రీకరణలో బిజీగా ఉన్నారు రణ్‌వీర్‌సింగ్.



# కల్కి ప్రమోషన్స్ జోరు

## తాజాగా కైరా పాత్ర విడుదల

'కల్కి 2898 ఏడీ' విడుదల సమయం సమీపిస్తుండడంతో చిత్రబృందం ప్రచారాన్ని వేగవంతం చేసింది. ఓవైపు వేడుకలు నిర్వహిస్తూ మరోవైపు.. సినిమాలో కీలక పాత్రలు పోషించిన వారి లుక్స్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటోంది. ఈ క్రమంలోనే 'ది లక్కీ రెబల్' అంటూ కైరా క్యారెక్టర్ ప్లే చేసిన నటిని గురువారం సాయంత్రం ప్రత్యేకంగా పరిచయం చేసింది. దీంతో, ఆమె గురించి తెలుసుకునేందుకు చాలామంది నెట్టింట తెగ వెతికేస్తున్నారు. ఈ మలయాళ నటి 'కల్కి'లోని ఓ పాత్రకు ఎంపికైనట్టు చాలా తక్కువమందికి తెలుసు. తాజా పోస్టర్‌తో ఆమె పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆమె.. అన్నా బెన్. కొచ్చికి చెందిన బెన్ అక్కడే 'ఫ్యాషన్ అండ్ అపెరల్ డిజైనింగ్'లో పట్టా పొందారు. తన తండ్రి స్క్రీన్ రైటర్ బెన్నీ పి. నాయరాంబలం. మలయాళంతోపాటు తమిళ్ చిత్ర పరిశ్రమలో పనిచేశారాయన. సినీ నేపథ్య కుటుంబం కావడంతో అన్నాకు బాల్యంలోనే నటనపై ఆసక్తి కలిగింది. చదువు పూర్తయిన అనంతరం.. మలయాళ సినిమా 'కుంబలంగి నైట్స్' (2019)తో తెరంగేట్రం చేశారు. ఉత్తమ పరిచయ నటిగా 'సైమా', 'కేరళ స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్' సహా పలు పురస్కారాలు అందుకున్నారు. కమర్షియల్‌గానూ ఆ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. చేసింది తక్కువ సినిమాలే అయినా అన్నింటిలోనూ తనదైన ముద్ర వేసుకొంది. ప్రతీ సినిమాకి ఏదో ఒక అవార్డు సొంతం చేసుకోవడం ఆమెకు అలవాటుగా మారింది. ఈ బ్యూటీ నటించిన 'కొట్టుక్కాళి' చిత్రం 74వ బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమవడం విశేషం. ఆమె నటించిన తొలి తమిళ్ సినిమా ఇదే. ఇప్పుడు 'కల్కి'తో తెలుగు ఆడియన్స్‌ను నేరుగా పలకరించనున్నారు.



## అమితాబ్ గొప్ప వ్యక్తిత్వం ఉన్న నటుడు

బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్‌ను మించినవారు లేదంటూ ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ ఆయనపై ప్రశంసలు కురిపించారు. నిర్మాతగా 50 ఏళ్లుగా రాణిస్తున్నారంటూ బాలీవుడ్ మీడియాకు గొప్పగా చెప్పారు. అనంతరం అమితాబ్.. అశ్వనీదత్ పాదాలు తాకి ఆశీస్సులు తీసుకునే ప్రయత్నం చేశారు. దీనిపై స్పందించిన ప్రొడ్యూసర్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'కల్కి' వేడుకలో ఎన్నడూ ఊహించనిది జరిగింది. అమితాబ్ చేసిన దానికి నేను ఆశ్చర్యపోయా. అయోమయానికి గురయ్యా. వెంటనే తేరుకొని ఆయన పాదాలను నేనూ తాకే ప్రయత్నం చేశా. జీవితంలో కొన్ని క్షణాలు ఎంతో అపురూపమైనవి. ఈ చిత్రం ఈనెల 27న ప్రేక్షకుల ముందు కురానుంది.




# ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా రజనీకాంత్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ తో 'కూలీ' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా నుండి ఒక చిన్న ప్రచార వీడియోని కూడా ఆమధ్య ఒకటి విడుదల చేశారు. అయితే తాజా సమాచారం ప్రకారం రజినీకాంత్ ఈ సినిమాలో ఎటువంటి పాత్ర చెయ్యబోతున్నారు అనే విషయంపై లీక్ అయింది. ఆ లీకైన సమాచారం ప్రకారం రజినీకాంత్ ఈ సినిమాలో ఒక ఎన్ కౌంటర్ స్పెషలిస్టు పాత్రలో కనిపించనున్నారని తెలుస్తోంది. ఆసక్తికరం ఏంటంటే రజినీకాంత్ ఇంకో సినిమా 'వెట్టయ్యాన్' లో కూడా పోలీసు పాత్రలోనే రజినీకాంత్ కనపడనున్నారు అని అంటున్నారు. ఇదిలా ఉంటే, రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ సినిమాలో మలయాళం సూపర్ స్టార్ ఫహాద్ ఫాజిల్ కూడా ఒక ముఖ్యమైన పాత్రలో కనపడనున్నారని తెలుస్తోంది. ఈ పాత్ర అనుకున్న వెంటనే ఫహాద్ అయితే బాగుంటారు అని అతనికి వెంటనే కథ చెప్పడం జరిగిందని, ఫహాద్ చెయ్యడానికి అంగీకరించారని తెలిసింది. ఈ సినిమాలో రజినీకాంత్ ఎన్ కౌంటర్ స్పెషలిస్టు అయితే, అతనికి ఒక ఆధునిక సాంకేతిక ప్రత్యేక అధికారిగా రజినీకాంత్ వెన్నంటే వుండే పాత్రలో ఫహాద్ కనిపించనున్నారని తెలుస్తోంది. కేవలం రజినీకాంత్ ఇందులో కథానాయకుడిగా చేస్తున్నారని, ఫహాద్ ఈ పాత్ర వొప్పుకున్నట్టుగా తెలిసింది. ఈ సినిమా చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం అవుతుందని కూడా తెలుస్తోంది. ఫహాద్ ప్రస్తుతం 'పుష్ప 2' సినిమా చిత్రీకరణలో వున్నారు. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకి సుకుమార్ దర్శకుడు. ఈ సినిమాలో ఫహాద్ పోలీసు ఆఫీసరుగా కనిపించనున్నారు.



# శృతికి చిర్రెత్తించిన నెటిజన్ ప్రశ్న

ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నపై నటి శ్రుతి హాసన్ అసహనం వ్యక్తంచేశారు. 'మాలా ఉండేందుకు ప్రయత్నించకండి' అంటూ సదరు వ్యక్తికి సూచించారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే శ్రుతి తన సినిమాల విశేషాలతోపాటు అప్పుడప్పుడు అభిమానులు, నెటిజన్లతో ముచ్చటిస్తుంటారనే సంగతి తెలిసిందే. 'సౌత్ ఇండియన్ యాసలో ఏదైనా చెప్పండి' అంటూ సదరు నెటిజన్ కోరగా ఆమె స్పందించారు.ఓకే.. ఇలాంటి వివక్షలే వద్దు. మీరు మమ్మల్ని చూసి ఇడ్లీ, సాంబార్ అని అనడం సరైంది కాదు. మీరు మమ్మల్ని అనుకరించలేరు. మాలాగా ఉండేందుకు ప్రయత్నించొద్దని అన్నారు. బాలీవుడ్ నటులు.. దక్షిణాది నటులను చిన్నచూపు చూస్తుంటారని, దాన్ని దృష్టిలోపెట్టుకుని ఆమె ఇలా సమాధానం ఇచ్చారేమోనని పలువురు అభిమానులు అభిప్రాయం వ్యక్తంచేశారు. పలు సినీ వెబ్‌సైట్స్ సైతం ఈ కోణంలోనే కథనాలు రాశాయి. కొన్ని నెలల క్రితం జరిగిన ఓ పెళ్లి వేడుకలో బాలీవుడ్ హీరో ఒకరు.. దక్షిణాది హీరోను చులకనగా చూడడమే శ్రుతి అసహనానికి కారణమై ఉండొచ్చని పేర్కొన్నాయి. ఇటీవల తన రిలేషన్ స్టేటస్ గురించి తెలిపిన సంగతి తెలిసిందే. 'మీరు సింగిలా.. రిలేషన్‌లో ఉన్నారా?' అని సోషల్ మీడియా వేదికగా ఒకరు ప్రశ్నించగా తనకు ఆ తరహా ప్రశ్నలు నచ్చవంటూనే సింగిలే అని క్లారిటీ ఇచ్చారు. రిలేషన్ కోసం ఎదురుచూస్తున్నానన్నారు. సినిమాల విషయానికొస్తే.. 'డకాయిట్' , 'చెన్నై స్టోరీ'ల్లో నటిస్తున్నారు. 'సలార్' సీక్వెల్ 'సలార్ 2' లోనూ సందడి చేయనున్నారు.



# తనువు, మనసును ఏకం చేసే సాధనమే యోగా

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తనువు, మనసు, ఆత్మను ఏకం చేసే సాధనమే యోగ అని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వరంగల్ పట్టణంలోని ఓ సిటీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం, జిల్లా యువజన క్రీడలు, ఆయుష్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని "యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ" అనే పేరుతో ప్రపంచ వ్యాప్తంగా జరుపు కొంటున్నారన్నారు. భారతీయ జీవన విధానంలోనే యోగా ఇమిడిందని, దైనందిన జీవితంలో మనం చేసే ప్రతి పనిలో యోగ ఉందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదిశంకరాచార్యులు భజగోవిందంలోని యోగకు సంబంధించిన సంస్కృత చరణాలను వినిపించారు. యోగా అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదని, ఇది మాతో, ప్రపంచంతో, ప్రకృతితో ఏకత్వ భావనను కనుగొనడానికి ఒక మార్గమని తెలుపుతూ, ప్రతి ఒక్కరూ యోగాకి ఉదయం కొంత సమయం కేటాయించుకొని శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డీసీఓ సంజీవరెడ్డి, డీపీఆర్ఓ ఎండి అయూబ్ అలీ, జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్, డీవైఎస్ ఓ సత్యవాణి, జీఎం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, జిల్లా పశు సంవర్ధక అధికారి బాలకృష్ణ, ఎన్ వైకే కోఆర్డినేటర్ అన్వేష్, ప్రభుత్వ ఆయుర్వేద మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ అశోక్ కుమార్, డీసీఎస్ ఓ శివప్రసాద్ రెడ్డి, మెప్మా డీసీఎం రేణుక, నగర ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## వాణి స్కూల్‌లో ఆసనాలేసిన విద్యార్థులు

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకోని అండర్ రైల్వే గేట్ ఎస్ ఆర్ ఆర్ తోటలోని వాణి విద్యానికేత్ హై స్కూల్ ప్రాంగణంలో శుక్రవారం విద్యార్థులు యోగాసనాలు వేశారు. సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సామల సుధాకర్ మాట్లాడుతూ నిత్యం ఉదయం, సాయంత్రం యోగా చేయడం ద్వారా మన జీవితంలో అనేక మార్పులు సంభవిస్తాయన్నారు. మానసిక ప్రశాంతతకు యోగా ఎంతగానో దోహద పడుతోందన్నారు. విద్యార్థులు యోగా చేయడంద్వారా చదువులో రాణిస్తారన్నారు. యోగా చేసేవారికే ఉద్యోగావకాశాలు వెతుకుంటూ వస్తాయన్నారు. అందకే ప్రతి ఒక్కరూ యోగను తమ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సామల స్వరూప, డైరెక్టర్లు సామల మురళీకృష్ణ, సామయ సాయి కృష్ణ, పాఠశాల అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### భద్రకాళి బండ్ పై..



ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం భద్రకాళి బండ్ పై వాకర్స్ యోగాసనాలు వేశారు. యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని రంజిత్ పటేల్, కస్తూరి వంశీ కృష్ణ, బైరగొని మనోహర్, వంచనగిరి క్రాంతి, వంచనగిరి లవన్, మోడెం రాజశేఖర్, బైరి సన్నీ పాల్గొన్నారు.

# బండ్ ప్లాంటేషన్ పనులు ప్రారంభించండి

## బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

## క్షేత్రస్థాయిలో చెరువుల పరిశీలన

**వరంగల్ వాయిస్, వరంగల్ :** చెరువు కట్టలపైన బండ్ ప్లాంటేషన్ పనులను ప్రారంభించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఉద్యానవన విభాగ అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా కమిషనర్ శుక్రవారం వరంగల్ పరిధి క్రిస్టియన్ కాలనీలోని నర్సరీ, గొర్రెకుంట ప్రాంతంలోని కట్టమల్లన్న చెరువు, ఎనుమాముల ప్రాంతంలోని ముసలమ్మ కుంట ప్రాంతాల్లో పర్యటించి బండ్ ప్లాంటేషన్ కార్యచరణ ప్రణాళికను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ క్రిస్టియన్ కాలనీ నర్సరీని పరిశీలించి అక్కడ పెంచుతున్న మొక్కలు, నిల్వ స్థితిని అడిగి తెలుసుకున్నారు. మొక్కలను పంపిణీకి సిద్ధంగా ఉంచాలని సూచించారు. నగర పరిధిలో కుంటలు, చెరువులు ఆక్రమణకు గురికాకుండా కట్టల పైన మొక్కలను పెంచాలని, అందుకు ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్, హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రిన్సి పాల్గొన్నారు.



# యోగా చేయండి.. ఉల్లాసంగా, ఉత్సాహంగా జీవించండి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** యోగాను రోజువారి జీవన విధానంలో భాగం చేసుకోవాలని, క్రమం తప్పకుండా యోగా చేస్తే రోగాలు మన దరికి రావని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. రోజు పది నిమిషాలు ధ్యానం చేస్తే రోజంతా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుందన్నారు. 10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్ సముదాయంలో జిల్లా ఆయుష్, యువజన క్రీడల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ఆయుష్ ఆర్జేడీ రవి నాయక్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇది పిల్లలకే కాదు పెద్దలకు కూడా చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర మానేజ్మెంట్ కమిటీ సభ్యులు ఈవీ.శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# 24నుంచి జూడాల సమ్మె

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఉపకార వేతనాల చెల్లింపులతోపాటు ఎంజీఎం డాక్టర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలని, హక్కులను కాపాడాలని కోరుతూ జూన్ 24 తేదీ నుంచి సమ్మెకు దిగుతున్నట్లు జూనియర్ డాక్టర్లు, కాకతీయ మెడికల్ కళాశాల విద్యార్థులు ప్రకటించారు. ఈ మేకు శుక్రవారం సమ్మె నోటీసును విడుదల చేశారు. దీని ప్రతిని ఎంజీఎం ఆస్పత్రిలోని మహాత్మా గాంధీ విగ్రహానికి అందజేశారు. అత్యవసర సేవలు మినహా ఎంజీఎంలో అన్ని సేవలకు దూరంగా ఉండి నిరసన చేయనున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగా నల్ల దుస్తులు నల్ల బ్యాడ్జీలు ధరించి వైద్య సేవలు అందించారు. స్టైపెండ్‌ల సకాలంలో విడుదల కోసం గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేయాలని, డాక్టర్ల కోసం కొత్త హాస్టల్ భవనాలు నిర్మించాలని, సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్స్ కోసం సవరించిన గౌరవ వేతనం అమలు చేయాలని, వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రతా సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సరిపడా మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సమ్మెకు దిగుతున్నట్లు ప్రకటించారు.

# అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా సోమ్లా తండా గ్రామంలో చోటు చేసుకుంది. తండాకు చెందిన గుగులోత్ అనిత (35) వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. అనిత భర్త రెండు సంవత్సరాల క్రితమే మృతి చెందారు. కూతురి వివాహం ఇటీవల జరిపించగా కుమారుడు సాయి కృష్ణ 9 వ తరగతి చదువుతున్నాడు. కాగా శుక్రవారం అనిత తన ఇంటిలో అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. ఇదే తండాకు చెందిన గుగులోత్ బిచ్చునే తన తల్లి అనితను కొట్టి హత్యా చేసి ఉరివేసుకొని ఆత్మహత్యగా చిత్రకరిస్తున్నారని మృతురాలి కూతురు ఆరోపించారు. తన తల్లిని హత్య చేసిన బిచ్చుపై చర్యలు తీసుకొని మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. శివ పరీక్ష నివేదికలో హత్యా, ఆత్మహత్య అనే విషయం తేల నుందని వెల్లడించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com